


# కరపత్రం

SINCE 2014

శుక్రవారం జనవరి 17 2025 | సంపుటి :0 | సంచిక : 96 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

## ఢిల్లీ ఎన్నికలు.

# కీలక హామీల పోస్టర్లు విడుదల చేసిన రేవంత్‌రెడ్డి



దిల్లీ: దిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలకు సంబంధించి పోస్టర్లను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. దిల్లీలో 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని.. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలను తాము నెరవేర్చుతున్నట్లు తెలిపారు. రైతులకు రుణమాఫీ చేసినట్లు వెల్లడించారు.

“తెలంగాణలో మేము ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నాం. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. విజయవంతంగా ఎన్నికల హామీలు అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో 55 వేల ఉద్యోగాలు కల్పించాం. తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోంది. దిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇవ్వాలి” అని రేవంత్‌రెడ్డి కోరారు.

కాంగ్రెస్ ఎన్నికల హామీలు..

రూ.500లకే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్

300 యూనిట్ల ఉచిత కరెంట్

ఉచిత రేషన్ కిట్లు

యువ ఉడాన్ యోజన: ఏడాదిపాటు నిరుద్యోగ యువతకు ప్రతి నెలా రూ.8,500

ప్యారీ దీదీ యోజన: మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం

జీవన్ రక్ష యోజన: రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా

70 శాసనసభ స్థానాలు ఉన్న దిల్లీ కి ఒకేవిడతలో ఫిబ్రవరి 5న ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## 8వ వేతన సంఘం ఏర్పాటు.. కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.



మిగతాది 2లో

దిల్లీ: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది.
8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

## పార్టీ మారిన 10మంది ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టుకు భారాస



మిగతాది 2లో

## బీఆర్ఎస్ నేతలను వేధించడమే పనిగా పెట్టుకున్న సీఎం రేవంత్: ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలను వేధించడమే పనిగా పెట్టుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని మండిపడ్డారు.
కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎక్కడికిపోయాయని ప్రశ్నించారు.

మిగతాది 2లో

## మీనాక్షి పత్తి మిల్లులో భారీ అగ్ని ప్రమాదం



కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మీనాక్షి పత్తి మిల్లులో గురువారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ప్రస్తుతం మిల్లులో సుమారు 2వేల క్వింటాళ్ల పత్తి ఉందని చెబుతున్నారు. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పారు. రూ.కోటి మేర నష్టం జరిగినట్లు మిల్లు యాజమాన్యం తెలిపింది.

## ఫార్ములా-ఈ రేస్ కేసు..

### 18న విచారణకు రావాలని ఏస్ నెక్స్ట్‌జెన్‌కు ఏసీబీ నోటీసులు



ఫార్ములా-ఈ రేస్ కేసులో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) మలివిడత విచారణకు సిద్ధమైంది.

హైదరాబాద్: ఫార్ములా-ఈ రేస్ కేసులో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) మలివిడత విచారణకు సిద్ధమైంది. ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్, సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, హెచ్ఎండీఏ విశ్రాంత చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని విచారించిన విషయం తెలిసిందే. రేస్ నిర్వహణలో తొలి ప్రమోటర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్ వ్యవహారంపైనా దృష్టి సారించింది. ఈనెల 18న విచారణకు రావాలని నోటీసులు జారీ చేసింది.

2022 అక్టోబరు 25న జరిగిన తొలి ఒప్పందం ప్రకారం సీజన్ 9, 10, 11, 12 రేస్‌ల నిర్వహణ ఖర్చులను ఏస్ నెక్స్ట్‌జెన్ భరించాలి. హైదరాబాద్‌లో 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో సీజన్-9 రేస్ జరిగింది. అనంతరం 2024 ఫిబ్రవరిలో జరగాల్సిన సీజన్-10 రేస్ కోసం ఫార్ములా-ఈ ఆపరేషన్స్(ఎఫ్ఈవో) సంస్థకు 2023 మేలోనే 50% సొమ్ము(రూ.90 కోట్లు) చెల్లించాల్సి ఉన్నా ఏస్ నెక్స్ట్‌జెన్ ముందుకు రాలేదు. సీజన్-9తో తమకు నష్టం వాటిల్లిందంటూ చేతులెత్తేసింది.



మిగతాది 2లో

## తాత అడుగుజాడల్లో హిమాన్షు రావు..

### వ్యవసాయ క్షేత్రంలో ఏం చేశాడో తెలుసా..?



%ంఅమిఅంప్తబ ఝశీ% ఎ హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ఉద్యమ రథసారథి, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఎందరికో ఆదర్శం. అటు ఉద్యమ సమయంలోనూ, ఇటు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ.. వ్యవసాయంపై తనకున్న మక్కువను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. బిజీ షెడ్యూల్‌లోనూ వ్యవసాయంపై దృష్టి సారించేవారు కేసీఆర్. అంతేకాదు.. ఈ రాష్ట్రం పచ్చదనంతో కళకళలాడనే ఉద్దేశంతో హరితహారం వంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని చేపట్టి.. హరిత విజయం సాధించారు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ఎక్కడా చూసినా భూమికి ఆకుపచ్చ రంగేసినట్టు.. ఈ రాష్ట్రాన్ని తయారు చేశారు కేసీఆర్. ప్రతి ఏడాది కొన్ని కోట్ల మొక్కలు నాటి హరిత సంపదను సృష్టించారు.

ఇప్పుడు కేసీఆర్ అడుగుజాడల్లో ఆయన మనువడు కల్వకుంట్ల హిమాన్షు రావు నడుస్తున్నాడు. తీరిక సమయంలో తన తాతయ్యతో వ్యవసాయ క్షేత్రంలో హిమాన్షురావు గడుపుతూ.. రైతన్నలా కష్టపడుతున్నాడు. పార చేతబట్టి.. అన్నదాతల మారిపోయాడు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం జనవరి 17 2025

## సంపాదకీయం

### ‘తొలి సవరణ’ పై బీజేపీ వక్రభాష్యాలు

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తొలి రాజ్యాంగ సవరణపై ఓ విచిత్ర వాదనను లేవనెత్తింది. దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం వాక్ స్వాతంత్ర్యాన్ని అణచి వేసిందంటూ అదే పనిగా ఆరోపిస్తోంది. నిజానికి బీజేపీ ఎన్నడూ తన పార్టీలో అసమ్మతి గళాలను సహించదన్న, వాటిని నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తుందన్న ఆరోపణ ఉండనే ఉంది. నేడు దేశవ్యాప్తంగా జైళ్లన్నీ నేరస్తులతో గాక అధికార బీజేపీ నియంతృత్వపు పోకడలను ప్రశ్నిస్తున్న విద్యార్థులు, ఉద్యమకారులు, జర్నలిస్టులు, ప్రతిపక్ష నేతలు కిక్కిరిసి ఉన్నాయి. ఇలాంటి పరిస్థితి మధ్య%-% ఆత్మరక్షణలో పడినప్పుడు ఎదురుదాడి చేయడమే ఉత్తమం (అఫెన్స్ ఈజ్ ద బెస్ట్ డిఫెన్స్) అనే వ్యూహ్యాన్ని అనుసరిస్తున్నది బీజేపీ. ఆ క్రమం లోనే భారత రాజ్యాంగానికి నెహ్రూ ప్రభుత్వం చేసిన తొలి సవరణపై అనవసరపు రచ్చకు తెర లేపింది.

1951లో దేశంలో ప్రజలకున్న వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన పరిమితులను ప్రవేశపెట్టాలన్న నిర్ణయాన్ని ప్రధాని నెహ్రూ అనివార్యంగా తీసుకోవాల్సి వచ్చింది. దీనికి తగిన బలమైన నేపథ్యం ఉంది. ఆనాడు న్యాయస్థానాలు కొన్ని తీర్పుల్లో%-% ఉదాహరణకు, రమేష్ థాపర్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మద్రాస్ (1950), అదేవిధంగా బ్రిజ్ భూషణ్ వర్సెస్ ఢిల్లీ స్టేట్ (1950) వంటి కేసుల్లో ఆర్టికల్ 19(2)లో పేర్కొన్న విధంగా%-% మతపరమైన హింసను అరికట్టడానికి నిర్దేశించిన చట్టాలు చెల్లుబాటు కావని స్పష్టం చేశాయి. దాంతో, స్వాతంత్ర్యానంతరం ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీయడానికి జరిగిన విద్వేషపూరిత ప్రసంగాలు, మతపరమైన ప్రచారాలను ప్రభుత్వం నిరోధించ లేకపోయింది. ఈ పరిస్థితిని చూసి, భిన్నాభిప్రాయాలను స్వీకరించే ప్రజాస్వామ్య లక్షణం కలిగిన ప్రధానమంత్రి నెహ్రూ వ్యక్తిగత స్వేచ్ఛ, సామూహిక భద్రతల నడుమ సమతుల్యతను సాధించాలని ప్రయత్నించారు. ఫలితంగానే, రాజ్యాంగానికి తొలి సవరణ చేశారు. ఆయన దీనిని తన రాజకీయ లబ్ధి కోసం గానీ, విమర్శకుల నోళ్లు మూయించడానికి గానీ ఒక ఆయుధంగా ఎప్పుడూ ఉపయోగించ లేదు.

ఇందుకు పూర్తి విరుద్ధంగా అసమ్మతి పట్ల బీజేపీ అసహనం తీవ్ర స్థాయిలో ఉంటున్నది. సామాజిక కార్యకర్తలను, ఉద్యమ కారులను ‘ఉపా’ వంటి క్రూరమైన చట్టాల కింద జైళ్లలోకి నెట్టారు. బీజేపీ విధానాలను నిర్మాణాత్మకంగా ఎండగట్టిన పాత్రికేయులు, మీడియా సంస్థలు వేధింపులకు గురయ్యారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను సైతం ఉపేక్షించలేదు. ఆనాడు నెహ్రూ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన కొన్ని పరిమితులను ఖండిస్తున్న బీజేపీ నేడు ప్రజాస్వామ్యయుతంగా అసమ్మతిని తెలియజేస్తున్న గళాలను నిర్దాక్షిణ్యంగా అణచివేయడానికి ఎటువంటి క్రూర చట్టాలను తెచ్చిందో అందరూ గమనిస్తూనే ఉన్నారు.

ప్రజాస్వామ్యంలో వాక్ స్వాతంత్ర్యం ఎంతో ముఖ్యం. అయితే, రాజ్యాంగ తొలి సవరణ దానిని సంబంధించి మాత్రమే చేసింది కాదు. తొలి సవరణ పరిధి వాక్ స్వాతంత్ర్య చట్టాలను సవరించడం కంటే మించినది. దేశంలో సమతావాద రాజకీయాలకు అవకాశం కల్పించడానికి దోహదం చేసింది. ప్రధాని నెహ్రూ భూసంస్కరణ చట్టాలు న్యాయవ్యవస్థ ద్వారా చెల్లుబాటు కాకుండా రక్షించడానికి ఆర్టికల్స్ 31ఎ, 31బిబీ అదేవిధంగా 9వ షెడ్యూల్‌ను ప్రవేశపెట్టారు. ఈ నిబంధనలు జమీందారీ వ్యవస్థను కూలదోశాయి. లక్షలాది రైతులకు భూమిని పునఃపంపిణీ చేయడానికి, అదేవిధంగా భూస్వామ్య వ్యవస్థ విచ్ఛిన్నానికి దోహదం చేశాయి. ఉదాహరణకు, స్వాతంత్ర్యానంతరం జమీందారీ నిర్మూలన చట్టాలపై భూస్వాముల నుంచి గట్టి ప్రతిఘటన ఎదురైంది. ఈ చట్టాలను న్యాయస్థానాలలో వారు సవాలు చేశారు. స్టేట్ ఆఫ్ బీహార్ వర్సెస్ కామేశ్వర్ సింగ్ కేసులో బీహార్ భూ సంస్కరణల చట్టం 1950 రాజ్యాంగ వ్యతిరేకమని పేర్కొంటూ, రాజ్యాంగం 3వ విభాగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతుందన్న కారణంగా న్యాయస్థానం దానిని కొట్టివేసింది. ఇందువల్లనే ఆర్టికల్స్ 14, 19 కింద ఎదురయ్యే న్యాయపరమైన సవాళ్ల నుంచి వ్యవసాయ సంస్కరణలను పరిరక్షించడానికి ఆర్టికల్ 31ఎ ను ప్రభుత్వం తీసుకువచ్చింది. ఆర్టికల్ 31బి, 9వ షెడ్యూల్ ఇవి రెండూ ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతుందనే కారణంగా కొన్ని నిర్దిష్టమైన చట్టాలను కొట్టివేయకుండా రక్షణ కల్పించాయి. అంతేకాకుండా, ఇవి గతంలో ఉన్నవాటికి కూడా రక్షణ కల్పించాయి. ప్రధాని నెహ్రూ చేపట్టిన ఈ చర్యలు భూస్వామ్య వర్గాల ప్రమేయాన్ని తొలగించి రైతులకు, ప్రభుత్వానికి మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని నెలకొల్పాయి. జమీందారీ వ్యవస్థ రద్దుతో దేశంలో పెద్దఎత్తున భూపునఃపంపిణీకి మార్గం సుగమం అయింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ అధీనంలో ఉన్న భూములను, సాగుయోగ్యమైన బంజరు భూములను, ప్రైవేట్ అడవులతో సహా భూమిలేని రైతులకు పునఃపంపిణీ చేశారు.

## బీఆర్ఎస్ నేతలను వేధించడమే పనిగా పెట్టుకున్న సీఎం రేవంత్: ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హామీల అమలు ఎక్కడ అని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతు భరోసా, రైతుబీమా పథకాలు ఎక్కడ అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు.

అక్రమ కేసులతో కేటీఆర్‌ను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ఫార్ములా-ఈ రేసు నిర్వహణకు ప్రపంచ దేశాలు పోటీపడతాయని చెప్పారు. దేశంలోని ఎన్నో రాష్ట్రాలు రేసు నిర్వహణకు పోటీపడ్డాయి. కేటీఆర్ ఎంతో కష్టపడి హైదరాబాద్‌లో ఈ రేసును నిర్వహించారని తెలిపారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచితే కేసులు పెడతారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలనను మరిపిస్తున్నారని మండిపడ్డారు. ఫార్ములా-ఈ రేస్ నిర్వహణతో టెస్లా వంటి ఎన్నో పెద్ద కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయని చెప్పారు. ఓటుకు నోటు కేసులో దొంగ కాబట్టి.. రేవంత్ అందరూ దొంగలే అనుకుంటున్నారని విమర్శించారు. అవినీతి అనేదే లేనప్పుడు ఈడీ కేసు ఎలా పెడుతుందన్నారు. ఒకసారి తెలంగాణ ప్రజలు ఆలోచించాలని కోరారు. తెలంగాణలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్‌రావులను అరెస్టు చేసి రాష్ట్రాన్ని దోచుకోవాలని రేవంత్ చూస్తున్నారని ఆరోపించారు.

సంజయ్ కుమార్ కోట్లాది రూపాయలకు అమ్ముడు పోయాడని, అందుకే నీది ఏ పార్టీ అని అడిగానని చెప్పారు. మా బట్టలు విప్పుతామంటే ఊరుకోవాలా అని ప్రశ్నించారు. సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీలో లేకుంటే వార్డు మెంబర్‌గా కూడా గెలవడంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కరీంనగర్ సమీక్ష సమావేశంలో మంత్రుల ఆదేశాల మేరకు ఎమ్మెల్యేనైన తనను అంతా బెదిరించారని చెప్పారు. కరీంనగర్ ఆర్డీవో ఎవరో తనకు తెలియదని, ఆయన తనపై ఎలా కేసు పెడతారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గతంలో మంత్రి డీకే అరుణని తిట్టలేదా, జూపల్లి కృష్ణారావుని నోటికొచ్చినట్లు మాట్లాడితే ఆయనపై కేసు పెట్టారన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమారే తనపై దాడి చేశాడన్నారు. సమావేశంలో తనది కాంగ్రెస్ పార్టీ అని అధికారుల సమక్షంలో చెప్పిన సంజయ్ కుమార్‌ను డిస్ క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు. తనపై ఎలాంటి క్రిమినల్ కేసు, ల్యాండ్ గ్రాబింగ్ కేసులు లేవని, పీడీ యాక్ట్ ఎలా పెట్టాలని చూస్తున్నారని ప్రశ్నించారు. ఒకవేళ పెట్టాలనుకుంటూ రేవంత్ రెడ్డితో మొదలు పెట్టాలన్నారు.

13 నెలల్లో అక్రమ అరెస్టులు తప్ప రేవంత్ రెడ్డి రాష్ట్రంలో చేసిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఒక్క హామీ నెరవేర్చకుండా 13 నెలలుగా రేవంత్ సర్కార్ కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. అవినీతే లేని ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని చెప్పారు. కాంగ్రెస్ చిల్లర చేష్టలతో బీఆర్ఎస్ నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. కేటీఆర్, హరీశ్‌రావులపై మాట్లాడే స్థాయి మేడిపల్లి సత్యంకు లేదని విమర్శించారు.

## కశ్మీర్ కొండల్లో ‘మిస్టరీ’ మరణాలు.. కారణాలేంటీ?

రాజౌరీ జిల్లాలోని బుధాల్ గ్రామంలో గడిచిన నెలన్నర వ్యవధిలో అనుమానాస్పద రీతిలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 15కు చేరుకుంది.

జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీని అంతుచిక్కని మరణాలు వెంటాడుతున్నాయి. జిల్లాలోని బుధాల్ గ్రామంలో గడిచిన నెలన్నర వ్యవధిలో అనుమానాస్పద రీతిలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 15కు చేరుకుంది. మరో చిన్నారి పరిస్థితి విషమంగా ఉంది. అయితే, ఈ మరణాలకు బ్యాక్టీరియా లేదా వైరస్ కారక సాంక్రమిక వ్యాధులు కారణం కాదని ప్రాథమికంగా తేలినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఇక్కడి పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పిన ప్రభుత్వం .. దర్యాప్తు కోసం 11 మందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది.



### సహపంక్తి భోజనంతో..

రాజౌరీ జిల్లాలోని బుధాల్ గ్రామంలో గత డిసెంబర్ 7న సహపంక్తి భోజనం నిర్వహించారు. ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ఇక్కడ భోజనం చేసిన అనంతరం అస్వస్థతకు గురికాగా.. వారిలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. డిసెంబర్ 12న మరో కార్యక్రమంలో విందు ఆరగించిన మరో కుటుంబంలోని తొమ్మిది మంది అనారోగ్యం బారిన పడ్డారు. అందులో ముగ్గురు చనిపోయారు. జనవరి 12న మూడో ఘటన చోటుచేసుకుంది. ఓ కుటుంబంలోని పది మంది తీవ్ర అస్వస్థతకు గురికాగా.. ఆరుగురు చిన్నారులే. వీరిలో బుధవారం రాత్రి ఓ పదేళ్ల బాలిక చనిపోగా.. 15ఏళ్ల అబ్బాయి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఇలా గడిచిన నెలన్నర వ్యవధిలోనే మొత్తంగా 15 మంది చనిపోవడం ఆ గ్రామంలో భయాందోళనలకు కారణమైంది.

### వైరస్, బ్యాక్టీరియా కాదు..

ఈ అంతుచిక్కని మరణాలకు గల కారణాలను గుర్తించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ముమ్మర ప్రయత్నాలు చేసింది. బాధితుల నుంచి నమూనాలను సేకరించి దేశవ్యాప్తంగా ఉన్న అత్యున్నత ల్యాబ్‌లకు పంపించింది. ఎన్ఐవీ (పుణె), ఎన్‌సీడీసీ (దిల్లీ), ఎన్ఐటీఆర్ (లఖ్‌నవూ), డీఆర్‌డీఈ (గ్వాలియర్)తోపాటు చండీగఢ్, జమ్మూలలో ఉన్న పరిశోధక ల్యాబ్‌లలో పరీక్షించినప్పటికీ వైరస్ లేదా బ్యాక్టీరియా కారకాలు లేవని తేలింది. ఐఐటీఆర్ (టాక్సికాలజీ రీసెర్చ్) నిర్వహించిన విశ్లేషణలో మాత్రం ఆ నమూనాల్లో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు గుర్తించింది. దీంతో మరింత అప్రమత్తమైన ప్రభుత్వం.. అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని వివిధ శాఖలను ఆదేశించింది.

తొలి ఘటన వెలుగు చూసిన మరుసటి రోజే అక్కడి ఆహార, నీటి నమూనాలను సేకరించేందుకు వైద్య బృందాన్ని రంగంలోకి దింపినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. సీనియర్ వైద్యులు, పరిశోధకులు తాజా పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపింది. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన చర్యలన్నీ తీసుకుంటోందని జమ్మూ కశ్మీర్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సకీనా ఇటూ పేర్కొన్నారు.

## ముంబయిలో భద్రతపై వారి వ్యాఖ్యలు సరికాదు: సీఎం ఫడణవీస్

ముంబయి సురక్షిత ప్రదేశం కాదంటూ ప్రతిపక్షాలు ఆరోపించడంపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



ముంబయి: బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి ఘటన సంచలనంగా మారింది. గతంలో ప్రముఖ నటుడు సల్మాన్ ఖాన్ నివాసంపై కాల్పులు.. ప్రస్తుతం సైఫ్‌పై దాడి జరగడాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు.

“ఇంత సురక్షిత ప్రదేశంలో ఉంటున్నా ప్రముఖ నటుడిపై దాడి జరగడం ఆందోళనకరం. గతంలోనూ సల్మాన్ ఖాన్ నివాసంపై కాల్పులు జరిగాయి. ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీను హత్య చేశారు. ముంబయి నగరం సురక్షితం కాదు. సైఫ్ అలీఖాన్ వంటి సెలబ్రిటీలకే రక్షణ లేకపోతే.. ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏంటి” అంటూ కొందరు ప్రతిపక్ష నేతలు, సినీ ప్రముఖులు ప్రశ్నించారు.

ఈ వ్యాఖ్యలపై స్పందించిన సీఎం దేవేంద్ర ఫడణవీస్ మండిపడ్డారు. “దేశంలోని అన్ని మెగాసిటీల్లో కెల్లా ముంబయి సురక్షితమైనది. అప్పుడప్పుడు కొన్ని సంఘటనలు జరుగుతున్నాయనేది వాస్తవమే. వాటిని తీవ్రంగా పరిగణించాలి. కానీ, ఒక్క సంఘటనను ఆధారంగా చేసుకుని ముంబయి సురక్షితమైన ప్రాంతం కాదని ప్రచారం చేయడం సమంజసం కాదు. ఇది ముంబయి ప్రతిష్ఠను దిగజార్చేందుకు చేస్తున్నా ప్రయత్నమే. నగరాన్ని మరింత సురక్షితమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తోంది” అని విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

సైఫ్‌కే భద్రత లేకపోతే..ఘటనపై మండిపడుతున్న ప్రతిపక్షాలు కాగా.. గురువారం తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో సైఫ్ అలీఖాన్‌పై గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో ఆయనకు వెన్నెముక, మెడ, ఎడమ చేతికి తీవ్ర గాయాలయ్యాయి. లీలావతి ఆస్పత్రిలో చికిత్స తీసుకున్న సైఫ్.. ప్రస్తుతం కోలుకుంటున్నారు. నటుడి ఇంట్లోకి వచ్చి ఈ ఘటనకు పాల్పడిన నిందితుడిని గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## 8వ వేతన సంఘం ఏర్పాటు.. కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు గురువారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వేతన సంఘం సిఫార్సుల మేరకు వేతనాలు పెరగనున్నాయి. 2026 జనవరి 1 నుంచి కొత్త వేతనాలు అమల్లోకి రానున్నాయి. త్వరలోనే కొత్త కమిషన్ ఛైర్మన్, ఇద్దరు సభ్యులను నియమించనున్నారు.

షార్‌లో మూడో లాంచ్ ప్యాడ్ ఏర్పాటుకు ఆమోదం

శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,985 కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ప్యాడ్‌ను నిర్మించనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ప్రయోగాలకు అనుగుణంగా మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ద్వారా భారీ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉంటుంది.

## ఫార్ములా-ఈ రేస్ కేసు..

**18న విచారణకు రావాలని ఏస్ నెక్స్ట్‌జెన్‌కు ఏసీబీ నోటీసులు**

మొదటిపేజీ తరువాయి

దాంతో ప్రమోటర్ పాత్రను హెచ్ఎండీఏనే పోషించాలని అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశించడంతో 2023 అక్టోబరు 5, 11 తేదీల్లో రూ.45.71 కోట్లను ఎఫ్ఈవోకు హెచ్ఎండీఏ బదిలీ చేసింది. ఈ వ్యవహారమే ఇప్పుడు వివాదానికి కారణమైంది. తన బాధ్యత నుంచి తప్పుకొన్న ఏస్ నెక్స్ట్ జెన్ మీద ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపైనా ఏసీబీ ఆరా తీస్తోంది.

## పార్టీ మారిన 10మంది ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టుకు భారాస

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కారు గుర్తుపై గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పది మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9 నెలలవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి ఆరు నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని, కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. గతంలో కేశం మేఘాచంద్ర కేసులో ఇచ్చిన తీర్పు అమలు చేయాలని భారాస కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ 3నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును భారాస ప్రస్తావించింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.

## తాత అడుగుజాడల్లో హిమాన్షు రావు..

మొదటిపేజీ తరువాయి

చెమటోడ్చి వ్యవసాయ పనుల్లో నిమగ్నమైపోయాడు. మనువడు పడుతున్న కష్టాన్ని చూసి కేసీఆర్ కూడా మురిసిపోయారు. ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో హిమాన్షు రావు తన తాత సూచనలతో తానే స్వయంగా పారతో మట్టి తీసి, ఓ చెట్టును నాటాడు. ఆ చెట్టు చుట్టూ ఎరువును కూడా పోసి మళ్లీ పారతో మట్టిని కప్పాడు. ఆ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేసిన హిమాన్షు.. ఓ సందేశం ఇచ్చాడు. ఉత్తముల నుంచి నేర్చుకోవడం అని రాసుకొచ్చాడు. వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడానికి అడవుల పెంపకం చాలా అవసరం అని పేర్కొన్నాడు. మన సహజ వనరులను రక్షించడం, సంరక్షించడం మన బాధ్యత అని హిమాన్షు రావు మేసేజ్ ఇచ్చాడు.

## కేరళ జీవ సమాధి ఘటన.. మృతదేహాన్ని బయటకు తీసిన పోలీసులు

తిరువనంతపురం: కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో గోపన్ స్వామి అనే వ్యక్తి జీవ సమాధి అంశం వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. ఆ సమాధిని తవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడంతో పోలీసులు సమాధిని తవ్వి ఆయన మృతదేహాన్ని వెలికితీశారు.

సమాధి వద్దకు ఉదయం 7 గంటల సమయంలో చేరుకున్నామని.. దానిని తవ్వడాన్ని కుటుంబసభ్యులు తీవ్రంగా వ్యతిరేకించడంతో భారీ భద్రత నడుమ కాంక్రీటుతో నిర్మించిన గోపన్ స్వామి సమాధిని తవ్వామని పోలీసులు పేర్కొన్నారు. లోపల ఆయన మృతదేహం ధ్యాన స్థితిలో ఉందని.. ఛాతి వరకు పూజా సామగ్రి నింపి ఉందని తెలిపారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం తిరువనంతపురంలోని మెడికల్ కాలేజీకి తరలించినట్లు పేర్కొన్నారు. గోపన్ స్వామి అలియాస్ మణ్యన్ జీవ సమాధి అయ్యారని కొన్నిరోజుల క్రితం ఆయన కుటుంబీకులు పోస్టర్లు ప్రచురించారు. బంధువులు, స్థానికులకు తెలియకుండా అతన్ని నెయ్యటింకరలోని ఓ దేవాలయం సమీపంలో పూడ్చిపెట్టడంతో ఆయన మృతిపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే ఎవరూ చూడకుండా తనను సమాధి చేయాలని గోపన్ చెప్పినట్లు ఆయన కుమారులు సనందన్, రాజేశన్ పేర్కొన్నారు.

# లాస్ ఏంజెల్స్ మహా నగరం

# నిన్న ఉద్యానవనం..నేడు మరుభూమి




**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

ఈ మధ్య పెను గాలులతో అమెరికా సతమతమయ్యింది, తరువాత వరదలతో పెను నష్టాన్ని చవి చూసింది.ఇప్పుడు మంటలు అమెరికాను కాల్చేస్తున్నాయి.అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలోని లాస్ ఏంజిల్స్ ఒక ప్రధాన నగరం. ఈ నగరం ఇప్పుడు కార్చిచ్చులో కాలి బూడిదయ్యింది.ఇప్పటి వరకు 25 మంది ఈ మంటల్లో కాలి చనిపోయారని అధికారులు ప్రకటించినా.. ఈ లెక్క ఎక్కువగానే ఉందని అంటున్నారు.లాస్ ఏంజిల్స్‌లోని పసిఫిక్ పాలిసాడ్స్ పరిసరాల్లోని పాలిసాడ్స్ ఫైర్, ప్రస్తుత అడవి మంటల్లోకెల్లా అతిపెద్దదంటున్నారు.పాలిసాడ్ అంటే కర్రతో నిర్మించే కంచె..యూరోపియన్ ఇల్ల నిర్మాణానికి కర్రనే ఉపయోలిగిస్తారు. ఇళ్ళ కంచె కూడా కర్రతోనే నిర్మించుకుంటారు.ఈ కర్ర పాలిసాడ్స్ వల్ల అగ్ని ప్రమాదాల్లో పక్క పక్క ఇళ్లు తొందరగా మంటలను ఆకర్షిస్తాయి. ఈ పెనుగాలులవల్ల మంటలు కాచిచ్చు ను రగిలించాయి.ఆ కార్చిచ్చు ఇప్పుడు అమెరికాను వణికిస్తోంది! మరీ ముఖ్యంగా లాస్? ఏంజిల్స్ లో పరిస్థితులు అత్యంత విషమంగా ఉన్నాయి. క్షార్చిచ్చు ధాటికి మరణించిన వారి సంఖ్య పెరుగుతున్నది. దాదాపు 1,80,000 మందిని ఇళ్ల నుంచి ఖాళీ చేయాలని ఆదేశించినట్లు అధికారులు ఆదేశాలిచ్చారు.పొగతో నిండిన లోయలు, హాలీవుడ్ ప్రముఖులు- క్రీడా ప్రముఖులు నివసించే సుందరమైన పరిసరాలు అగ్నికి ఆహుతయ్యాయి కాలిఫోర్నియాలో కార్చిచ్చు బీభత్సం.. మంగళవారం మొదలైన వరుస మంటలు దక్షిణ కాలిఫోర్నియాను అతలాకుతలం చేస్తూనే ఉన్నాయి. అమెరికా సినీ పరిశ్రమ 'హాలీవుడ్'కు నిలయమైన లాస్ ఏంజిల్స్ ప్రాంతంలో మరింత విధ్వంసం జరుగుతోంది.మరోవైపు అమెరికా కార్చిచ్చుకు కచ్చితమైన మరణాల సంఖ్య అస్పష్టంగా ఉన్నప్పటికీ, సహాయక బృందాలు శిథిలాల కోసం గాలిస్తుండటంతో మృతుల సంఖ్య పెరిగే




అవకాశం ఉంది.బలమైన గాలుల కారణంగా చెలరేగిన అనేక అగ్నిప్రమాదాలను నియంత్రించేందుకు అగ్నిమాపక సిబ్బంది ఇప్పటికీ పోరాడుతున్నారు. ఇది విస్తృతమైన విధ్వంసం, ప్రాణ నష్టానికి దారితీసింది. అమెరికాలోని ఈ కార్చిచ్చు సామాన్యులనే కాదు, అనేక మంది హాలీవుడ్ ప్రముఖులను సైతం గడగడలాడిస్తోంది. విలాసవంతమైన ప్రాంతాల్లోని అనేక ఇళ్లు కార్చిచ్చుకు నాశనం అయ్యాయి.ఇప్పటికే 10వేలకు పైగా నిర్మాణాలు దగ్ధమయ్యాయి. మంటలను ఆర్పేందుకు అధికారులు అహర్నిశలు శ్రమిస్తున్నారు.'శాంటా అనా' అని పిలిచే శక్తివంతమైన పొడి గాలుల వల్ల మంగళవారం ప్రారంభమైన భారీ మంటలు ఆగడం లేదు. కొన్ని చోట్ల 70 మైళ్ల వేగంతో అంటే 112 కి.మీ నుండి 140 కి.మీ ల కంటే ఎక్కువ వేగంతో వీస్తున్నాయి.గాలులు నిన్న గురువారం తగ్గుముఖం తగ్గినా కూడా ఇంకా వేగంగా మంటలు వ్యాపిస్తాయని, గురువారం




సాయంత్రం గాలులు మళ్లీ బలపడే అవకాశం ఉంది," అని యునైటెడ్ స్టేట్స్ నేషనల్ వెదర్ సర్వీస్ హెచ్చరించింది.ఈ ప్రాంతాల్లో పరిస్థితులు మరింత దారుణం..పసిఫిక్ పాలిసాడెస్ లోని.. ప్రముఖ గృహాలు, పసడేనా, అల్టాడెనా వంటివి లాస్ ఏంజిల్స్ కార్చిచ్చులో దగ్ధం ఐపోయాయి. పసిఫిక్ పాలిసేడ్స్ లో 5,300కు పైగా




నిర్మాణాలు దెబ్బతిన్నాయి. ఇది లాస్ ఏంజిల్స్ చరిత్రలో అత్యంత విధ్వంసకరమైన అగ్నిప్రమాదంగా నిలిచిపోయింది.డజన్ల కొద్దీ బ్లాకులు దగ్ధమైన శిథిలాలతో ఈ ప్రాంతం యుద్ధ వినాశనాన్ని తలపిస్తున్నది. కర్రతో నిర్మించే ఈ ఇళ్లన్నీ మంటల్లో వేగంగా కాలి బూడిదయ్యాయి.కాలిపోయిన స్థితిలో ఇళ్లలోని ఇనుప సామాన్లు మాత్రమే కనిపిస్తున్నాయి.కాలిన శిథిలాల్లో ఇళ్ల చిమ్నీలు మాత్రమే శిధిల గుర్తుగా మిగిలాయి.

## దోపిడీలు

ఓవైపు కార్చిచ్చు అందరినీ భయపెడుతుంటే.. మరోవైపు విలాసవంతమైన ప్రాంతాల్లో దోపిడీ ఘటనలు పెరిగిపోతున్నాయి.ఈ వ్యవహారంపై అధికారులు చర్యలు చేపట్టారు.లాస్ ఏంజిల్స్ కౌంటీ షెరీఫ్ రాబర్ట్ లూనా.. రాత్రిపూట కర్ఫ్యూ ప్రణాళికలను ప్రకటించారు. ప్రభావిత ప్రాంతాల్లో గస్తీ నిర్వహించడానికి నేషనల్ గార్డ్ దళాలను మోహరించారు. ఖాళీ అయిన ప్రాంతాలను నేషనల్ గార్డ్? సహా అందుబాటులో ఉన్న అన్ని రక్షక దళాలతో కాపాడేందుకు కృషి చేస్తున్నామని గవర్నర్ గావిన్ న్యూసమ్ నొక్కి చెప్పారు.ఖాళీగా ఉన్న సొసైటీలను దోచుకోవాలని చూస్తున్న వారికి నేను ఒక్కటే చెబుతున్నాను.. దోపిడీని సహించము" అని న్యూసమ్ హెచ్చరించారు.

## హిందువులను క్రైస్తవులుగా మార్చబోయి

# యేసును హిందువుగా మార్చిన భారతీయ క్రైస్తవం

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**




క్రైస్తవ మత ప్రచారం మెల్ల మెల్లగా దారితప్పింది.ఆంగ్లేయుల ప్రాపకంతో క్రైస్తవ మతానికి చెందిన లెక్కలేనన్ని క్రైస్తవ సంఘాలు భారత్ లో వెలిసాయి.ముస్లింల పాలనలో ఆర్థికంగా చిన్నాభిన్నం కాబడిన భారతీయ సమాజం అన్ని విధాల అలసిపోయి ఉన్న సమయంలో ఆంగ్లేయులు భారత్ లో ప్రవేశించారు.ముస్లింలు శారీరకంగా హింసిస్తే,ఆంగ్లేయులు మానసికంగా భారత జాతిని హింసించారు.భారతీయుల అసహాయ స్థితిని ఆసరాగా చేసుకొని, విద్యా వైద్యం పేరుతో సేవ అంటూ జీసస్ ను ప్రవేశ పెట్టారు.విదేశాల నుండి క్రైస్తవ ప్రచారకులు వచ్చి భారత్ లో చర్చ్ లు కట్టి బోధనలు చేసేవారు.అలసిన భారత జాతిలో మహాత్మా గాంధీ అహింసా,సత్యాగ్రహం పేరుతో స్వాతంత్ర పోరాటం రగిలించాడు.స్వాతంత్రం ముందు,తర్వాత సేవ పేరుతో మన దేశంలో పనిచేస్తున్న చర్చ్ లు మత వ్యాప్తి నిరంతరం పనిచేస్తున్నాయి.కానీ, బలమైన హైందవ ఆచారాలు క్రైస్తవ వ్యాప్తికి అవరోధంగా నిలిచాయి.భారతదేశంలో క్రైస్తవ వ్యాప్తి ఎలా అని ఆలోచించిన క్రైస్తవ చర్చ్ లు భారతీయ ఆచారాలనే ఆయుధంగా వాడుకోవాలని నిర్ణయించుకున్నాయి.వాటికన్ సిటీ ఆరాధనా పద్ధతులను, క్రైస్తవ ఆరాధనా పద్ధతులను పక్కన బెట్టి హిందూ పూజా పద్ధతులను పాటించడం ప్రారంభించారు.విగ్రహారాధనను వ్యతిరేకించే క్రైస్తవం ఇప్పుడు పూర్తిగా మూర్తీ పూజ చేస్తున్నది.జీసస్ ఫోటోలు, మేరీ ఫోటోలు దాటి చివరికి విగ్రహాలు పెట్టారు.పెడుతున్నారు.మెదక్ చర్చ్ లాంటి నిర్మాణ శైలి, భారత దేశంలోని అన్ని ప్రాంతాల్లో చర్చ్ ల నిర్మాణ శైలి మొత్తం విదేశీ పద్ధతిలోనే ఉంటాయి.హిందువులు ఈ చర్చ్ లకు ఇష్టపడడం లేదని క్రైస్తవ మతాన్ని హైందవ శాఖగా మార్చారు.హైందవంలో ఎన్నో శాఖలుంటాయి.అందులో ఇప్పుడు యేసు శాఖ ఒకటిగా మారింది.హిందూ మందిరాల మాదిరి నిర్మాణాలు, గుడి ముందర ధ్వజ స్తంభంతో తోరణాలు కూడా కట్టుకుంటున్నారు.యేసు భజనలు కూడా హిందూ పద్ధతిలో చేయడం ప్రారంభించారు. చివరికి యేసు శతనామావళి,యేసు స్తోత్రంలు కూడా మొదలుపెట్టారు.అంతేకాదు, యేసు వ్రతాలు చేయడం కూడా చేస్తున్నారు.ఈ పరిణామం ఇప్పుడు యేసు పల్లకి సేవ దాకా దారితీసింది. పల్లకి క్రింద నుండి దూరే పద్ధతి కూడా మక్కీకి మక్కీ చేయడం నవ్వు పుట్టిస్తోంది.హిందూ దేవాలయాల్లో సుప్రభాతం లాగా యేసు భాతం కూడా చదువుతున్నారు.గతంలో హిందువుల మూఢ నమ్మకాలంటూ విమర్శించిన చర్చ్ లలో పాస్టర్లు ఉస్ తుస్ అంటూ మంత్రాలు చదువుతున్నారు.మంత్రాలకు నిమ్మకాయలు రాలగొడుతున్నారు. ప్రపంచంలో ఏ హాస్పిటల్ లో నయం కాని రోగాలను జస్ట్ టచ్ అంటూ మూర్ఛగొలుపుతున్నారు.పరలోకమందున్న ప్రభువును మరచి, ప్రభువును మార్చి హిందూ పూజా విధానంలోని తెచ్చారు.నిన్న ఆంధ్ర ప్రదేశ లోని నూజివీడులో క్రైస్తవులు యేసు విగ్రహాన్ని పల్లకిలో హిందువుల పద్ధతిలో ఊరేగించారు. హిందూ అగ్రవర్ణ ఆచారాలను ప్రవేశ పెట్టిన క్రైస్తవులు ఏకంగా నుదుటిపై విభూతి ధరించి భక్తి పారవశ్యంలో మునిగారు.ఈ యేసు పల్లకి సేవను ఫేస్ బుక్ ఖాతాలో పోస్ట్ చేసిన శ్రీ సంతోష్ కుమార్ ఘనాపాటి గారు క్రైస్తవుల ఈ విచిత్ర చర్యలపై స్పందించారు.హిందువులను మతం మార్చే పనిలో చివరికి యేసును హిందువుగా మార్చి వేశారని అన్నారు.యేసును పూర్తి హిందూ పద్ధతికి మార్చిన క్రైస్తవులకు అయోమయం అవహించిందన్నారు.పటిష్ట ధార్మిక పద్ధతి లేని క్రైస్తవులు దారి తప్పిపోయి మళ్ళీ హిందుత్వం వైపు మళ్లారని అన్నారు.క్రైస్తవాన్ని బైబిల్ ను పక్కనబెట్టి జీసస్ ను కూడా హిందూ దేవతలలో ఒకరికి ప్రకటించినా ఆశ్చర్యం లేదని శ్రీ సంతోష్ ఘనాపాటి గారన్నారు.

## క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి



**- మెదక్ ఆర్డీవో రమాదేవి**

**కరపత్రం దినపత్రిక మెదక్ నర్సాపూర్**

గురువారం మెదక్ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపికకు కసరత్తును ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో జరుగుతోన్న సర్వే సరళిని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని, భూములు, ఆదాయం, వంటి వివరాలను తప్పులు లేకుండా ఫార్మ్ లో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ సర్వేలో భాగంగా విచారణలో తేలిన వివరాల ఆధారంగా అర్హుల జాబితాను రూపొందించనున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఆర్ ఐ లక్ష్మణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సాగుకు యోగ్యం కానీ భూములు పరిశీలన



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జనవరి 16**

జమ్మికుంట మండలంలోని సైదాబాద్ విలాసాగర్ గ్రామపరిధిలో ఇవాల వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సాగుకు యోగ్యం కాని భూములు గుర్తించడం జరుతున్నది అని మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ తేలిపారు .ఇట్టి క్షేత్ర పరిశీలనలో గుర్తించిన సాగు యోగ్యంకాని భూములను 21 వ తేదీ నుండి జరుగు గ్రామ సభలలో ప్రదర్శించి తీర్మానించడం జరుగుతంది అని తెలిపారు.మడిపల్లి, బిజిగిర్షరీఫ్, తనుగుల, వావిలాల గ్రామాలలో రేపు ఇట్టి క్షేత్ర పరిశీలన జరుగుతూంది అని తెలిపారు.

# హుజురాబాద్ కోతుల దాడిలో దినసరి మహిళ కూలీకి తీవ్ర గాయాలు.

**- చేతి విరగడంతో ఉపాధి కోల్పోయానని రోదనలు..**

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ జనవరి 16**



హుజురాబాద్ పట్టణ లో ఇటీవల కోతులు దాడి చేయగా దినసరి కూలి రాధ అనే మహిళల చేతు విరిగి తలకి తీవ్ర గాయాలయ్యాయి కూలి పనికి వెళ్లి ఇంటికి వచ్చి తమ ఇంటి వద్ద పనులు చేసుకుంటుండగా అకస్మాత్తుగా కోతుల మంద...వెంబడించడంతో పక్కనే ఉన్న మురికి కాలువల పడడంతో చేతి విరిగి తలకు తీవ్ర గాయాలయ్యాయి..గమనించిన చుట్టుపక్కన ఉన్న నివాసులు కోతుల దాడిలో తీవ్రంగా గాయపడిన మహిళలను తొలుత హుజురాబాద్ పట్టణ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.అనంతరం మెరుగైన చికిత్స కోసం వారిని కరీంనగర్లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు.. కోతుల దాడిలో గాయపడిన మహిళ రాధాదినసరి కూలీ చేసుకుంటేనే పూట గడిచే పరిస్థితి అని తన చేతి విరగడంతో ఉపాధి కోల్పోయానని రోదనలతో ఆవేదన వ్యక్తం చేస్తుంది హుజురాబాద్ పట్టణంలో నిత్యం ఏదో ఓ చోట ప్రజలపై కోతులు దాడి చేస్తూనే ఉన్నా పట్టించుకునే వారే లేరని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే అధికారులు కోతులను గ్రామం నుంచి అడవికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్.జి-3 జి.ఎం

**కరపత్రం రామగిరి ప్రతినిధి జనవరి 16**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ను గురువారం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి సింగరేణి సంస్థ నూతన సంవత్సర క్యాలెండర్ ను అందజేసి, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం జనవరి 17 2025

# మెంబర్షిప్ లను బట్టి పదవులు ఇవ్వడం జరుగుతుంది మొగిలి సునీతారావు

**హైదరాబాద్ జనవరి 16 కరపత్రం**
గాంధీభవన్లో స్టేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు గారు గాంధీభవన్లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మెంబర్షిప్లో ముందంజలో నిలవడం జరిగింది. మెంబర్షిప్లను బట్టి పదవులు ఇవ్వడం జరుగుతుంది. జిల్లా ప్రెసిడెంట్లకు 500 పైన స్టేట్ వైస్ ప్రెసిడెంట్లకు 500 జనరల్ సెక్రెటరీలకు 300 సెక్రెటరీలకు 200 మండల .బ్లాక్ ప్రెసిడెంట్స్ లకు 100 నెంబర్ షిప్ చేసిన వారికి పదవులు ఇవ్వడం జరిగిందని సునీత రావు అన్నారు
తెలంగాణ రాష్ట్రంలో 21 డిస్టిక్ ప్రెసిడెంట్లను స్టేట్ వైస్ ప్రెసిడెంట్లు 11 జనరల్ సెక్రెటరీ సెక్రెటరీలు 6 సెక్రటరీలు 20 మందితో సభ్యత్వాలను బట్టి ఆర్డర్ కాపీలు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.
రాబోయే పిసిసి మరియు నామినేటెడ్ పదవులలో మహిళలకు ఎక్కువ స్థానాలు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారిని. పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారి దృష్టికి తీసుకు పోయి ఇన్ని రోజులు కష్టపడి పని చేసిన మహిళలకు సమచితమైన స్థానము నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరుతామని తెలియజేయడం జరిగింది.
ఏ పదవులు ఇవ్వాలంటే స్టేట్లో కాని జిల్లాలో గాని మెంబర్షిప్ ను బట్టి వారికి పదవులు ఇవ్వడం జరుగుతుంది.




ఈరోజు జిల్లాల వారీగా మెంబర్షిప్లను బట్టి జిల్లా కమిటీ మెంబర్లకు ఆర్డర్ కాపీలు ఇవ్వడం జరిగింది.
న్యారి న్యాయ్ సమ్మేళన్ గాంధీభవన్లో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో లంచ్ చేయడం జరిగింది. ప్రతి జిల్లాకు కిట్స్ ఇవ్వడం జరిగింది రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా పనిచేయాలని సునీతరావు సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రెసిడెంట్స్ నీలం పద్మ వైస్ ప్రెసిడెంట్స్. ఏం సుగుణ నిర్మల రెడ్డి కుమారి. కవిత ఆర్ లక్ష్మి ఇందిర అనురాధ భవాని ఉషశ్రీ సత్య ప్రసన్న విజయలక్ష్మి ఎం లక్ష్మి ప్రసన్నారెడ్డి సౌజన్య జ్యోతి శ్రీ వనిత దుర్గ భవాని. శ్రీలత రెడ్డి నాయిని రజిత రేష్మ శోభ సంతోష నాగలక్ష్మి బ్లాక్ ప్రెసిడెంట్ లు. డివిజన్ ప్రెసిడెంట్లు మండల ప్రెసిడెంట్స్ టౌన్ ప్రెసిడెంట్లు మొదలగువారు పాల్గొన్నారు.

## ...KTR ని కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తోంది

**మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ,జి .దేవి ప్రసాద్ ,తుల ఉమ**




**. హైదరాబాదు జనవరి 16 కరపత్రం**
.రేవంత్ ప్రభుత్వం KTR ని కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తోందనీ
..అయినప్పటికీ కేటీఆర్ ఒకే లైన్ తోనే ఉన్నారు
..మొదటి రోజు ఏం మాట్లాడినారో ఇవాళ అదే మాట మాట్లాడుతున్నారన్నారు
..ఈ దేశంలోనే తెలంగాణ నెంబర్వన్ గా ఉండాలి.
...ప్రపంచ స్థాయిలో ఈ కార్ రేస్ ఉన్నటువంటి అనేక దేశాలు పోటీ పడ్డాయి KTR కృషి వల్లే తెలంగాణకి ఈ కార్ రేస్ వచ్చిన విషయం ప్రపంచానికి తెలుసు..
..ఈ కార్ రేస్ ని కొనసాగించకుండా కేవలం కేసులు పెట్టాలి అనే కుట్రలో భాగంగానే KTR కేసులు...
...ఇది చాలా దురదృష్టకరం .
..ఇవాళ ఈడి ఎంటర్ అయినటువంటి సందర్భంలో విచారణ చేయాల్సింది ఏసీబీ, ఈడీ అయితే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి మంత్రులే విచారణ చేస్తున్నట్లు కనిపిస్తోంది
..ఇవాళ కొన్ని కొన్ని ఛానళ్ల వాళ్ళు వారే ప్రాసిక్యూషన్ చేస్తున్నట్టుగా విచారణలో భాగమైనట్టుగా వ్యవహరిస్తున్నాయి .
..సమాజాన్ని పక్కదారి పట్టించే కుట్ర కు తెరలేపుతున్నాయి
...నిజానికి ఈ డి విచారణ జరుగుతున్నటువంటి సందర్భంలో చాలా కాన్ఫిడెన్షియల్ గా కొంతమంది అధికారుల మధ్యలో జరిగేటువంటి ఆ విచారణ వీరికి తెలిసినట్టుగా ప్రొద్దున నుంచి ఒక గందరగోళం సృష్టిస్తున్నారు
..ప్రజల్ని గందరగోళ పరిచే పద్ధతిలో ఇలా చేయడం చాలా దురదృష్టం.... అన్నారు
...అది వాంఛనీయం కాదు అనే మాట చెప్పదలుచుకున్నామనీ
..మా నేత నిజాయితీగా ఉన్నాడు కాబట్టి ఎటువంటి కేసులకైనా భయపడకుండా ధైర్యంగా మొన్న తొమ్మిదో తారీఖు నాడు ఏసీబీ కేసు విచారణను ఎదుర్కొన్నాడనీ
..ఇవాళ ఈడీ కేసు విచారణకు అవుతున్న సందర్భంలో కేటీ ఆర్ వెంట కొందరు నాయకులు వస్తే వారి మీద కేసులు పెట్టడం ,అదుపులోకి తీసుకోవడం దుర్మార్గం
..కొంతమంది నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ల కు తరలించారు .
..మా నేతల పై కారణంగా పెట్టిన కేసులు ఉపసంహరించుకుని అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలన్నారు

## కేసీ వేణుగోపాల్‌తో తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యనేతల కీలక సమావేశం



**హైదరాబాద్ జనవరి 16 కరపత్రం**

సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ముఖ్యనేతల కీలక సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. సుమారు గంటన్నరపాటు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు.

### ఫిబ్రవరిలో రాహుల్‌గాంధీ సభ

ఫిబ్రవరి తొలి లేదా రెండో వారంలో రాష్ట్రంలో రాహుల్ గాంధీ సభ ఉంటుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కేసీ వేణుగోపాల్‌తో కాంగ్రెస్ నేతల భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "సూర్యాపేట లేదా ఖమ్మంలో రాహుల్ ఉండే అవకాశముంది. ఈ నెలాఖరులోపు నామినేటెడ్, కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీ ఉంటుంది. కేబినెట్ విస్తరణపై సీఎం, అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చించాం. ప్రజల్లో ఉన్నవారికే డీసీసీ అధ్యక్ష పదవులు" ఇస్తాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

## గ్రామ/వార్డు సభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక ...

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ఏ పథకానికి ఎవరికి ఒక రూపాయి ఇవ్వవద్దు**
**4 నూతన పథకాల అమలు నేపథ్యంలో దళారుల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, జనవరి 16: కరపత్రం**
గణతంత్ర దినోత్సవం నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే కొత్త కార్యక్రమాల అమలులో దళారులకు ఎటువంటి పాత్ర ఉండదని , దళారులను నమ్మి ప్రజలు మోసపోవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.
రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి పథకాలకు అర్హులను గ్రామ/వార్డు సభల ద్వారా ప్రజల సమక్షంలో పూర్తి పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.
అర్హుల ఎంపికకు దళారులకు ఎటువంటి పాత్ర ఉండదని, ప్రభుత్వ పథకం ఇప్పిస్తాం డబ్బులు ఇవ్వమంటూ ఎవరైనా వస్తే నమ్మి ప్రజలు మోసపోవద్దని, అటువంటి దళారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.
ప్రభుత్వ అధికారులు నేరుగా ఇంటికి వచ్చి వివరాలు తీసుకొని అర్హులైన వారిని ఎంపిక చేసి గ్రామ/వార్డు సభలో ఆ జాబితాను చదివి వినిపించి, ప్రజలందరి ఆమోదంతో సదరు జాబితాను ఫైనల్ చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు తప్పనిసరిగా అందుతాయని, ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దళారులను నమ్మే మోసపోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అటవీ శాఖకి సంబంధించిన అంశాల్లో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ విజ్ఞప్తులకి కేంద్రమంత్రి కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ సానుకూల స్పందన.


**హైదరాబాద్ జనవరి 16 కరపత్రం**



వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోని రహదారుల (ఎల్ డబ్ల్యూఈ రోడ్స్) అనుమతులు, అర్బన్ ఫారెస్ట్రీ, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం అటవీ అనుమతులకి సంబంధించి పర్మిషన్లు అడగగా పాజిటివుగా స్పందన ఇచ్చిన కేంద్రమంత్రి. అర్బన్ పార్కుల విషయమై సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కేంద్రమంత్రికి కొండా సురేఖ గుర్తు చేయగా, వాటికి సంబంధించిన ప్రతిపాదనలను కూడా క్లియర్ చేస్తామని హామీ. ఇచ్చారన్నారు

# రాష్ట్రాన్ని 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం

అమరావతి: "ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం జీవనాడి. గత ప్రభుత్వ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపారు.సంపద సృష్టిస్తాం.. ప్రజల ఆదాయం పెంచుతాం. అభివృద్ధి వల్ల సంపద వచ్చి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. మౌలిక సౌకర్యాల కల్పనలో సంస్కరణలు తీసుకువచ్చా. పవర్ సెక్టార్‌లో సంస్కరణల ద్వారా రాష్ట్రానికి వెలుగులు తెచ్చాం ఓపెన్ స్కై పాలసీ ద్వారా దుబాయ్-హైదరాబాద్ విమాన సర్వీసు ప్రవేశపెట్టాం. హైదరాబాద్‌లో తొలి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి శ్రీకారం చుట్టాం. 163 కి.మీ మేర ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాం. అందుకే తెలంగాణకు హైదరాబాద్ నుంచే ఎక్కువ ఆదాయం వస్తోంది. స్వర్ణాంధ్రప్రదేశ్, విజన్ 2047 లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఇంటిని జియో ట్యాగ్ చేసి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తున్నాం. నేషనల్ పేమెంట్ గేట్‌వే ద్వారా ఎన్‌పీ ఖాతాలు తీసుకుంటున్నాం. విపత్తు సమయాల్లో పరిహారం అందించేందుకు బాధితుల ఇళ్లు, బ్యాంకు ఖాతాల విషయంలో ఇబ్బందులు తలెత్తాయి. ఇంటికి జియో ట్యాగ్, ఎన్‌పీ ఖాతాతో ఇబ్బందులు అధిగమించవచ్చు"



**వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం**
"ప్రతి వ్యక్తి, కుటుంబం, సమాజం ఆనందంగా ఉండాలి. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం. గతంలో నేను చెప్పింది.. ఇప్పుడు జరిగేది ప్రజలకు వివరించాం. ప్రజలను భాగస్వాములను చేసుకుని ముందుకెళ్తున్నాం. విజన్ డాక్యుమెంట్‌కు దేశంలో తొలిసారి 16లక్షల వ్యూస్ ఇచ్చారు. వికసిత్ భారత్‌కు కూడా ఈ స్థాయిలో స్పందన రాలేదు. ఆన్‌లైన్‌లో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాం. పది సూత్రాలతో మళ్లీ విజన్ రూపొందించాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడం లక్ష్యం. 2047 నాటికి 42 వేల డాలర్ల తలసరి ఆదాయం లక్ష్యం. ఆర్థిక అసమానతలు తగ్గించడానికి నిరంతరం శ్రమించాలి. పేదలను ఆర్థికంగా పైకి తీసుకురావడానికి కార్యక్రమం చేపట్టాలి. ధనికులు తమ శక్తి సామర్థ్యాల మేరకు కార్యక్రమాలు చేపట్టాలి. ఇప్పటికే సంపద సృష్టిలో పీ-3(పబ్లిక్-ప్రైవేట్- పార్టనర్‌షిప్) గేమ్‌ఛేంజర్‌గా నిలిచింది. అందుకే పీ-4 విధానం తీసుకొచ్చాం. ప్రజలను ఆర్థికంగా పైకి తేవడానికి పీ-4 విధానం (పబ్లిక్-ప్రైవేట్- పీపుల్- పార్టనర్‌షిప్) గేమ్ ఛేంజర్ కానుంది. "

**ఈసారి వృద్ధిరేటు 12.94శాతంగా ఉంటుందని అంచనా**
"గతేడాదితో పోలిస్తే ఈసారి 4.03 శాతం వృద్ధి సాధించాం. ఈసారి వృద్ధిరేటు 12.94శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నాం. రాష్ట్ర వనరులు, ఎఫ్‌ఆర్‌బీఎం ద్వారా రూ.3.23లక్షల కోట్లు ఖర్చు పెట్టొచ్చు. 15శాతం వృద్ధితో వచ్చే ఏడాదికి జీఎస్‌డీపీ 18.47లక్షల కోట్లుగా ఉంటుంది. రూ.64,600 కోట్ల ఎఫ్‌ఆర్‌బీఎంకు అవకాశం వస్తుంది. దీని వల్ల రాష్ట్రానికి రూ.1,20,056 కోట్ల ఆదాయం వస్తుంది. ఇదే విధంగా

## చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ ఇంటిపై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడి ఖండించిన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాదు జనవరి 16 కరపత్రం**
ప్రజా సమస్యల పైన ప్రశ్నిస్తున్న మా నాయకుడి ఇంటి పైన దాడులు చేయడం దుర్మార్గం రాష్ట్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ నేతల ఇండ్లపై దాడులు చేస్తూ అరాచకం సృష్టించే కుట్రను రేవంత్ రెడ్డి ముఠా చేస్తుంది ఇలాంటి అరాచకాలు, బెదిరింపులకు పాల్పడిన కాంగ్రెస్ పార్టీ మోసాలను అవినీతిని ఎండగడుతూనే ఉంటాం ఇప్పటికైనా ఈ దాడులకు ముగింపు పలకకుంటే కాంగ్రెస్ గుండాలకు గుణపాఠం తప్పదు రాష్ట్రంలో కాంగ్రెస్ గుండాలు ఇన్ని దాడులకు తెగబడుతూ... శాంతి భద్రతల సమస్యగా మారినా.... పోలీస్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణం ఇలాంటి అల్లరి మూకల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డిజిపి కి సూచిస్తున్నాం